



ఇదివరకు ఆఖరి పీరీడు "డ్రిల్లు"అని రాసుకునేవాళ్ళం. డ్రిల్లు చేసేవాడికీ యథాశక్తిగా య్యెగ్గొట్టేవాడికీకూడా టక్కున బోధపడేదామాట. ఇప్పటి స్కూలుకుర్రాళ్ల టైంటేబిలు చూడండి. "పి. ఐ."అని అఘోరిస్తారు. ఆ పొడి అక్షరాలకి పూర్తి మాట వాళ్లు రాసినా, ఉచ్చరించినా కూడా అక్షరచ్యుతక, మాత్రాచ్యుతకాదికయ్యే రీతులు గోచరిస్తూనే ఉంటాయి. "ఎందుకిలా అర్భకులని క్షోభపెట్టేస్తున్నా'రని మాస్టర్లని అడగండీ, ఇల్లాంటి పదాలతో ఆరంభిస్తేనే గాని కర్బనద్విఆమ్లజనితాల్లాంటివి ఎలా నోరు తిరుగుతాయి?' అంటారు వాళ్ళు. ప్రయిమరీవాడి పాఠం మొదలు ఫోర్తు యియరువాడి వ్యాసంవరకూ కర్బనద్విఆమ్లజనితవే. ఈ కోవాకి చెందిందే "బేసిక్కు"గూడాను. మొదట్లో అయితే ఒక్క విశేషణానికి అర్థం బోధపళ్ళేదు నాకు. తీరా తీగ వెతికేసరికి డొంక కదిలింది.

ఈ మధ్య మావూళ్ళో అనుకోకుండా గొప్ప కలకలం. మాటవరసకి కలకలం అన్నాను కాని, కోలాహలంవే అనుకోండి. తలవని తలంపుగా రాజావారి కాలేజీలో బి. ఇడి. క్లాసుగూడా పెట్టారు. ఏ రిస్ట్రిక్షను లేదన్నారు. ఊళ్ళో ఎక్కళ్ళేని తొడతొక్కిడీ, కాలేజీకి అంతులేని స్ట్రెంగ్తున్నూ—నూనూగు మీసాలవాళ్లు, నున్నటి గుళ్లవాళ్లు, కత్తిరింపు బుర్రలవాళ్ళు క్రాపింగులవాళ్లు, ఆడపిల్లలు, పిల్లలతల్లులు, ఓహ్హో! వాళ్లూ వీళ్లూ యేంవిటి? పదొనిమిది వందల యాభైయేడులో యూనివర్శిటీలు పుట్టింది లగాయతూ బి. ఏ. ప్యాసయి, బి. యిడి. అయితే బావుణ్ణని ఆరాటపడుతూ యింకా బతుకాళ వున్న ప్రతీవాడూ సీటుకి పెట్టేడు. ధర్మదాత ప్రిన్సిపాలు వాళ్ల ఉత్సాహం చూసి ఎవ్వరినీ కాదని అనలేకపోయాడు.

కాని యిదివరలోలాగ రాజమండ్రిలో తొమ్మిది నెలలూ గోలాగో కాలక్షేపంచేసి రావడం కనకనా మరి? "బేసిక్కం"టూ ఒకటి తగులడిందాయె. ఏకులు ఒడకడం దగ్గరనుంచి యెంగిళ్లు యెత్తుకోవడంవరకూ అంతా బేసిక్ ఎద్యుకేషనే. శనివారం శనివారంవ్వూ యిదో పక్షపాతం. (పక్షానికో సారి పడుతుందికదూ?) వెంకయ్యగారయితే శనిపాతవే ననేవాడు. నాలుగో పదిపైబడిందతనికి. ఆ కాస్త అద్దూ తీశ్చేసుకుంటేనేగాని పుట్టగతుల్లేవుకదా అని జొరబడ్డాడు. కాలేజీలో ప్రవేశించిన వారానికి తన చదువూ సంగతీ యిల్లాలికి ఉత్తరం రాస్తూ, బేసిక్క్లాసువిషయం సరదాగా ముచ్చటించేడు. "ముప్ఫైయేళ్లాయి, ఆ మూడు రోజులూ ఏహోటలువాడి

## శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న

సాంబారో గడిచిపోయేయికాని, యిప్పుడు నెలకి రెండు రోజులు నేనే తగులడవలసి వచ్చిం"దంటూను. నిజానికి నవ్వుతాలకే రాశాడు వెంకయ్యగారు. కాని మూడో నాటికల్లా వచ్చి పడింది కార్డుముక్క; అదైనా వొచ్చి వొచ్చి కాలేజీలోనే రెక్కలు కట్టుకు వాలింది. చాదస్తపు ముండావాడు కాకపోతే కాస్సేపు పోయింతరవాత చూసుకోకూడదూ? అంహం! కళ్లజోడు తగిలించుకుని, పుస్తకం అడ్డుపెట్టుకుని పఠించేడు. పక్కనున్నవాడి కన్నూ దానిమీదే పడింది; "కుంపటిమీద కాఫీ నీళ్లయినా దింపుకోలేరు మీరు"అన్న ఒక్క ఆప్యాయపు మాటా నిఘాగా కంటబడింది. బస్. సాయంత్రానికల్లా, "వెంకయ్యగారి చేతిని నలపాకం అంటే భీమపాకం"అని బోర్డెక్కి కూసింది పేరూ ప్రతిష్ఠాను!

౨

మర్నాడు శనివారం. బి. ఇడి. వాళ్ల దర్నీ బేచీలుక్రింద విడదీసి, ఒక్కొక్క బేచీకి ఒక్కొక్క పని అప్పజెప్పారు. అదే ప్రారబ్ధంవో కాని వెంకయ్యగారి గాడీపాయ్యబేచీలో పడేసేరు బేసిక్మాస్టరు చిలకలా ప్రోగ్రాం వల్లించేడు—ఫస్టుబేచివాళ్ళ రాత్రిబండిలో బయులుదేరి వెళ్లి, సాలురులో తెల్లవారుఝాంబస్సు అందుకుని కోరాపుట్టిదగ్గిర కేంపు చేరుకోవాలి. స్టిఫ్ వెళ్లి ఈదఘాన్నే కాఫీ టిఫినులు సిద్ధం చేసేవేళకి మిగతా బేచివాళ్లూ వస్తారు. అప్పుడు ఫలహారాలు ఆరగించి జయపూర్ స్టాఫ్ కారులో మూడుమైళ్ల దూరంలో ఉన్న కోదువాళ్ళ గ్రామానికి పోయి. వాళ్ల ఆచార వ్యవహారాలూ అవీ పరిశీలించి వివరాలు రాసుకురావాలి. అదీ కార్యక్రమం.

తను గాడీపొయ్యిగ్రూపులో పడ్డాడన్న విషయం తప్ప మిగతా పథకం అంతా భేషగ్గానే అవుపించింది వెంకయ్యగారికి. ఇపనెలాగ తప్పదు కనుక నడుం బిగించేడు కాని కరువుకు దాసర్లయితే పదలొస్తాయా? దానికి తోడు కూడాఉన్న వాళ్లు వొర్రి కిష్కింధ! ఒకళ్లిద్దరు ఆడపిల్లలకూడా వున్నారేమో, ఆ బేచి వాళ్లగల్లంతుకి అంతులేకుండా పోయింది.

"ఆ కాఫీనీళ్ల జేయికామీద ఓ సిబ్బిమూత పడెయ్యండి తాతగారూ" అందో గడుసుపిల్ల.

"ఎంత చదువుకుంటూన్న దానివయినా అంత చులకన కూడదమ్మా. ఏంవీ? నల్లై యేళ్లకే తాత నయిపోయేనా నేను ముగ్గురు పిల్లల తండ్రిని; ముగ్గురూ మొగాళ్లేను. మళ్ళీ మా ఆవిడ నేడో రేపో అంటోంది కూడా గదా" అని విరుచుకు

...డు వెంకయ్యగారు. ఈ కేకలకి ...హం కడుక్కుంటూన్న వాడూ, తల దువ్వుకుంటూన్న వాడూ, స్నానానికని చిన్న ...వంచా కట్టుకున్న వాడూ—వాడూ ...నూ యేఁవిటి?— బేచియావత్తూ అక్కడే ...యిపోయి వెంకయ్యగారిని కేకెత్తిం...రు. ఇంకేం. వెంకయ్యగా రెక్కడకి? ...తగారంటే తాతగారనే అనేసేరు నలుగు...న్నా. "ఏదో అచ్చివాకులలసంకొద్దీ తాత ...రని ఆ అమ్మాయి అనేసింది గాని, మీ...న్న పటుత్వం మా కేది, బాబూ, ఒక్క కాఫీ ...ప్రాణులం" ఓ కుర్రవాడు కొంటెం...గా పోతాడు.

"ఆ మాటే నేనూ అంటూంటా." ...ంక...య్యగారికి బుజాలు పొంగిపోయి ఉత్సాహ...ంతో ఆరంభించేడు. "ఉదయాన్నే గోరు ...చ్చటివి ఓ గిన్నెడు నీళ్ళలో ఒక్క ...మ్మకాయ పిండుకొని చిట్టెడు ఉప్పు ...సించి పుచ్చుకొండీ, ఎంత ఆశ్వాంతిగా ...టుందోను! ఎందు కొచ్చిన కాఫీ ...?"

...వెంరనే పక్కనుంచి ఓ కేక "నిమ్మ...సం" అని

"మొదటిదానితో జతచెయ్యవోయ్ ...మ్మరసం తాతగారూ' అని" మరో కంఠ...ని!

"అలాగ నిమ్మరసం అలవాటు చేస్తే మరి ...శెం అంటూ పట్టుగు సుమండీ తాత ...రూ" అంది ఆ కిరస్తానపు చిన్నది, ...ప్పుడే చీదుకుని ముక్కు తుడుచుకుం...న్న ...ంకయ్యగారిని చూసి.

"సంతోషించేంతే, అమ్మాయి తెలివి ...టలకి. రాత్రి తెల్లవార్లూ నిద్దర లేక్కా, ...కొండగాలి తగిలి కాస్త ముక్కు ...డుతోంది కాని, నా కేం సంకటం అను...న్నావా యేమిటి?" అంటూ విదిల్చేసు...న్నా డాయన.

"బాబూ యీ రెండు పాయలూ వొలిచి ...పెడుదురూ, ఉప్మాలో కావాలి" ...టూ మరోడు హాజరు. ఉల్లిపాయలు ...లపడంతో వెంకయ్యగారికి కన్నూ ...క్కూ ఏకం ఐపోయి ముఖం జేవురించి, ...లధార కట్టేసింది.

అంతలో కాఫీడెయికామీద మూత ...మ్మంది సేలని. ఆయన ఉలిక్కిపడ్డాడు.

"దింపకయ్యా, బాబూ. దింపు. గిన్నె ...పి గుండె తిగతెయ్యి యీ పాటి" మట్టూ ...౨ మురాలోంచి ప్రాధేయవచనాలు ప్రారంభం.



"ఏం నాయనా గుడ్లుగూటికి వచ్చేక అన్న పరిస్థితి యేర్పడిందా యేఁవిటి?" వెంకయ్యగారు రుసరుసలాడుతూ యీసడించేడు.

"అబ్బో నిమ్మపండు కవికూడా నట్రోయ్" అంది జనవాణి.

"కవినిమ్మపండు" క్రైస్తవవనిత బిరుదే పారేసింది.

"ఏ వల్ల కాడో. మీ చేత నయింది కాదు గదా" అంటూ అక్కడున్న పొట్లాం కాగితం ముక్క పగుల చింపి, రెండు చేతుల్లోనూ నులిమి కాఫీడెయిశా దించబోయేసరికి... దీని మొహం తగలెయ్య! పొయ్యిలో కర్ర వొసిలి, గాడిలోంచి గుప్పున అవిరొచ్చి తనకి తెలియకుండానే చేతులు పట్టు వొదిలేసేయ్! పక్కనున్న అమ్మాయి పైట చెంగుతో ఆదుకోబట్టిగాని లేకపోతే పదిమంది కాళ్లూ బొబ్బలెక్కిపోయేవే.

"ఇవాళకి యీ ట్రెయినింగు చాల్ను తాతగారూ మీకు. ఇంకా మీ రిక్కడే వుండిపోతే మేం అంతా తెనాలి రామలింగడి పిల్లులం అయిపోతాం" అంటూ వంటసాలలోంచి సాగనంపేరు వెంకయ్యగారిని.

బ్రతుకు జీవుడా అని బయటపడ్డాడే కాని ఆయనకి రోషంవే వొచ్చింది. ఎలాగయినా ఏదో ఒక విషయంలో తన ఘామేదా నిలబెట్టేసుకోవా లనుకున్నాడు. ఔను మరి. తన వయస్సేఁవిటి? వాళ్ళ యీ డేఁవిటి? కుక్కిన పేనులాగ వుండవలసిన గుంటలు గోలకెత్తేస్తూంటే కోపం రాదూ?

## 3

కాఫీ ఫలహారాలు అయి క్లాసు కదిలింది. బస్సు కిటకిటలాడింది. ఇహా నేవుందీ? బస్సులో ఆ మూడు మైళ్లూ వెళ్లేటోడువాళ్ల గ్రామజీవనం పరిశీలించి రావడవేను. దాంతో ఆటా పాటా చెల్లంగి! అమ్మయ్య అని నిట్టూర్చి తాపీ పడ్డాడు, వెంకయ్యగారు. కాని, యిల్లలకగానే పండుగ అయిందా మరి. ఇహా నాలుగు ఘర్లాంగు లుందనగా యింజనుకి గొంతుక పొడి ఆర్చుకుపోయి యిరి కదలనని భీష్మిం

(34-వ పేజీ చూడుడు)

# బేసిక్

(10-వ పేజీ తరువాయి)

చుకొస్తుంది. బానెట్టు యెత్తి యింజనులో బుర్ర పాతేసుకున్నాడు. డ్రైవరు రోగిమంచము వొదిలివేసి డాక్టరు చుట్టూ మూగినట్టు జనం యావత్తూ డ్రైవర్ని చుట్టేసేసేరు.

అరమైలు దూరంలో యెక్కడో నుయ్యి వున్న జ్ఞాపకంట. అక్కడికి వెళ్లి గంగ తెచ్చి మళ్లీ ప్రాణప్రతిష్ఠాపన చెయ్యాలంటే యెలాగ లేదన్నా గంటపైగా పడుతుంది. ఈలోగా టయిము వేస్టు!

బేసిక్ యిన్‌స్ట్రక్టరుకీ యేవీ పాలుపోయింది కాదు. దిగాలుపడి చూస్తూ వుంటే వెంకయ్యగారి మొహం కంట పడింది. వయసుచెల్లినవాడుగదా అని ఏదో ధోరణి ఆరంభించేడు. అంతకన్నా అదను మరి దొరక దనుకున్నాడు వెంకయ్యగారు. ఉదయాన్నుంచీ కొల్చుకు తింటూన్న ఆ కుర్రకుంకలు దారీ తెన్నూ తెలీకుండా పడి వుంటే, తనూ అని ముందుకి వచ్చి మొనగాడై నిలవాలి. అసలు తను అలా అవడానికే భగవంతుడు యీఅవకాశం కల్పించాడేమో!

"గట్టి చిక్కు వచ్చిపడింది. ఏఁవిటండీ సాధనం?" అని బేసిక్కుమాస్టరు ఓ ముక్క అన్నాడో లేదో—

"ఓస్ యింత మాత్రానికే నటండీ. బస్సు బాగుపడేసరికి ఎలాగా పది దాటిపోతుంది. ఈలోగా మనం పని ముగించుకోనే గావచ్చును."

---

(33-వ పేజీ తరువాయి)

మైంది. ఆరోజుల్లోని రష్యన్ సమాజంలో సంపూర్ణమైన మార్పు రావాలని ఎంత తీవ్రంగా ఆవేదన పడకపోతే చెకోవ్ ఈమాటలు వ్రాస్తాడు!

"ఈ నూతన, పరిశుభ్రజీవితం త్వరలో వస్తే ఎంత బాగుండును! అప్పుడు మానిషి భవిష్యత్తులోకి ధైర్యంగా, నమ్మకంగా చూడగలుగుతాడు. నిటారుగా నుంచుని, తను చేసింది సరియైనదే నని, తన మార్గంలో అడ్డాలు లేవని ఆత్మవిశ్వాసంతో, గర్వంగా చూస్తాడు. ఈ జీవితం ఉదయించటానికి ఆట్టేకాలం పట్టదు"

['సోవియట్ లాండ్' నుంచి ఉద్ధృతం.]

---

"వాళ్లు లేకుండా పని యెలా ముగించేస్తాఁవండీ? డ్రైవరుకీ కండక్టరుకీ తప్ప మనకా కోదుభాష రాదాయె."

"మనవి చేస్తున్నాను కాదూ. వాళ్లు నీళ్లూ నిప్పులూ తెచ్చి అవస్థపడే లోపల మనం కాలినడకని ప్రయాణం సాగిద్దాం. కాలిబాటలమ్మటే అడ్డుగా వెళితే సరి. మనం అలాగ వెళ్లి వాళ్ళ గుడిసెలూ గుడారాలూ అవీ చూసి నోట్సు రాసుకునే లోపల వాళ్లూ వస్తారు."

ఏ ముహూర్తాన అన్నాడో ఆ మాట. ఆ క్షణంలో కవినిమ్మళపంతు ఘనమైన లీడరయి పూరుకున్నాడు. అతను ముందు నడుస్తుంటే—అమ్మవారి సంబరంలో పులివేషం వెనకాల జనంలాగ—మిగతా జనాభా అంతా అడుగుల్లో అడుగువేసుకుంటూ కాలిబాటమ్మటే వొస్తున్నారు. సగర్వంగా వనక నున్న పరివారాన్ని చూసి మురిసిపోతూ, మీసాలు సవరించుకుంటూ అడుగు జథరుగానే పడనిచ్చేడు వెంకయ్యగారు.

నడుస్తున్నకొద్దీ పల్లె దూరమైపోతూన్నట్టే అనిపించింది. "రోడ్డుకి అట్టే దూరం లేదనుకున్నాం కదుటండీ?" బేసిక్ మాస్టరు పృచ్ఛించేడు.

"పల్లెటూరిలో పుట్టి నాటుదార్లలో తిరుగాడినవాణ్ణి నేనున్నానుగా. మరేం భయం లేదు, అడుగు పడనివ్వండి" అంటూ విసవిస సాగిపోతూనే వున్నాడు లీడరుగారు.

ఆషాఢమాసం. మబ్బు విడిచిన యెండ బుర్ర మాడ్చేస్తోంది. రాసుకున్న నోట్సు కాస్త కరిగిపోగా చెక్కిళ్లు జేవురించి, నుదుటనుంచి జారిన కుంకుమబొట్టుతో ఏకమైపోయి రౌద్రలక్ష్మి తాండవించింది విద్యార్థినుల వదనకమలాలమీద. తలలో తురిమిన పూవులతోపాటు ఆ ముఖకమలాలు వాడిపోయినాయి. ఇహ మొగకుర్రవాళ్ల చేరుమాళ్లయితే పంట్లాంజేబుల్లోంచి మొహాలమీదికీ, మొహాలమీన్నుంచి పంట్లాంజేబుల్లోకీ—క్రికెటుఆటలో పరుగుల్లాగ—పరుగులెడుతూనే ఉన్నాయి. ఉదయాన్నే ఉపాహ్మ ఒకటి సేవించేరేమో అందరికీ గొంతుకలు యెండిపోయేయి. మరి కొంతసేపటికి కాస్సేపు విశ్రమిస్తేనేగాని యింక నడవలేం అంటూ గోల బయలుదేరింది. ఆదిలో కాస్త బెట్టుచేసినా ఆ అవస్థలో వెంకయ్యగారికీ కష్టమే ననిపించింది.

"సరే ఈ చింతతోపులో కూర్చుందాం రండి" అంటూ విశ్రమించేడు. సుంద్రంగా సున్నా చుట్టినట్టుకూచున్నారు పదిమందినీ. ఏళ్కడా పిట్టమనిషి సంచలనం లేదు. పక్కనున్న కొండవాళ్లలో ఎండ మిలమిలా మెరిసిపోతోంది. చుట్టుపక్కల అంతా దివ్వ దివ్వమంటూ వాళ్ల ఒంటరితనం ద్విగుణీకరిస్తోంది.

"ఈపాళంగా కోదువాళ్లు మనల్ని చుట్టేసి మహామ్మాయి చేస్తాం అంటే యేఁవిటి సాధనం?" అంటూ ఓ చొప్ప దంటు ప్రశ్న వేసేడు ఓ కొంటె విద్యార్థి.

"మీ తెలివి తేటలు తెల్లారినట్టే ఉన్నాయి. ఇదేం కాఫీలు కాచుకుని తాగడం అనుకున్నారా యేఁవిటి? ఇంకా అరమైలు పోతేనేగాని లేదు కోదుపల్లె" పెద్ద ఆరిందాలాగ అన్నాడు వెంకయ్యగారు.

"నల్లగా జీడిగింజలాంటి కుర్రాడొకడు యిందాకా ఆ చెట్టుమీద కదిలినట్టయిందండీ" అంది కిరస్తానప్పిల్ల. అందరూ నడుములు వొంచి మెడలు పైకెత్తి ఆ చెట్టుకేసి చూసేరు.

"ఏడీ? వుంటే అవుపడ్డూ?" వెంకయ్య గర్జించేడు. కాని ఆయన మాట యింకా పూర్తిగాకముందే ఓ పది పన్నెండేళ్ల కోదుగుంటడు మానిపక్కనుంచి పరుగెత్తి పక్కనున్న డొంకలో అదృశ్యం అయిపోయేడు. ఆద నలుసురుకంటూ పడింది. మళ్లీ చుట్టుపక్కల చీమ చిటుక్కుమన లేదు. ఏదో భీతాహం అనిపించింది నలుగుకీన్నీ. దానికి తోడు ఎండకి వొళ్లు చిటపటలాడుతోంది. దాహం, చెమటా, చికాకున్నూ గుండెల్లో చెప్పరాని భయం వేసింది.

"ఎందుకయినా మంచిదీ; కాస్త కాళ్లు కదిలిస్తూ వుంటేనే నయం" అన్నా డొకట్నూ డెంటు.

"చాల్లేవోయ్. కాకపోయినా క్రూర మృగాల పాలయిపోయినట్టు ఆలా భయపడి పోతారేపిటి?" వెంకయ్యగారు మేకపోతు గాంభీర్యం కనపరిచేరు.

అంతట్లో ఎక్కణ్ణుంచో వచ్చి ఓ బెడ్డముక్క వాళ్ల మధ్యన పడింది.

"ఎవ్వడ్రావాడూ......" అంటూ నిలు

చున్నాడు మన లీడరు.

అతనలా నిలబడ్డాడో లేదో, దీపస్తంభపు కీసీడల్లాగ చుట్టూ ఓ పాతిక ముప్ఫైమంది అర్థం కాని గోలచేసుకుంటూ తయారు. వెంకయ్యగారికి ముచ్చెమటలూ పోసేసేయి. కోదువాళ్లే. మెడలనిండా గవ్వలపేరులూ, పొత్తికడుపుమీదనుంచి మోకాళ్లదిక్కుండా యెర్రచారల కంబళీ గుడ్డలూ, గుండెలమీద కళ్ల క్రిందనూ ఎర్రచందనపు రేఖలూ, మోచేతులకీ దండలకీ యినప కడియాలూ తలలో పిగిలి పిట్ట వెంట్రుకలూ నెమలియీకలూ— అన్నింటికన్నా హడలెత్తించేస్తూ చేతుల్లో యీ బెలూపీళ్లున్నూ. యమకింకరుల్లాగ తయారయినారు. అందరూ కూచుంటే నిలబడ్డ మనిషి వెంకయ్యగారే అవడంచేత అతనే మొనగాడని నిర్థారణచేసుకున్నారు గాబోలు ఆ కొండవెధవలు; ఆ వాశంగా యీటె అట్నుంచి యిటు తిప్పి వెంకయ్యగారి డొక్కలో గదిమేడు ఓ భూతం. వెంకయ్యగారికి పంచప్రాణాలూ నిలువునా యెగిరిపోయి నోటమాట లేకుండానే ఒక్క గెంతువేసేడు. స్టూడెంట్సయితే వున్నవాళ్లు వున్నట్టుగానే స్తంభించిపోయేరు.

"ఏం దారి భగవంతుడా!" నూతిలోంచి వచ్చినట్టుగా వచ్చింది వెంకయ్యగారి నోటంట మాట. అది ఆ కోదువాళ్లకి వికృతంగా వినిపించింది గాబోలు, గొల్లున నవ్వేరు. గవ్వల్లా ముప్ఫైయ్యారు పళ్లూ పైకి కనబడేటట్టు తలో మాట అన్నారు. ఏ మాటా ఎవ్వరికీ బోధపడ్లేదు. అంతలో ఓ కోదువాడు వెంకయ్యగారి పువ్వొత్తి పిలక అలా మునివేళ్లతో పట్టుకుని సాఫు చేసి నిలబెడుతూ బుర్ర-చిటుక్కుమనిపించేడు. చుట్టుముట్టిన కోతివెధవలు మళ్లీ విరగబడి నవ్వేరు పెదుళ్లు బద్దలుగొట్టినట్టు. ఇంకో నిమిషానికి మరొకడు ఎడమచెయ్యి ముందుకు చాచి చూపుడువేలు ఒక్కటే ముందుకు నిగిడ్చి గద్దగోరులాంటి వాడి కొనగోటితో ఆయన ముక్కుమీద యిలా అనేసరికి. పాపం లీడరుగారి కళ్లద్దాలు నేలని ప్రాకులాడేయి.

మరో పది నిమిషాలు పోయేసరికి ఓ కోదువాడు అంకెవేసి యేదో చెప్పేడు. చుట్టూవున్న కోదువాళ్లంతా ఒక్కసారిగా యీటెలెత్తి యుద్ధంలో సిపాయిల్లాగ సిద్ధంగా నిలుచున్నారు. ఏం చేసిపోతారోనని కంపం ముంచుకొచ్చింది, కిక్కురుమనకుండా కూచున్న ముఠా అందరికీన్నీ. అంకెవేసిన కోదునాయకుడు రెప్పవెయ్యకుండా అటువేపు వింటున్నాడు. నిజమే. పాంచెవులు వాళ్లకి; కుక్కలాంటి పసిన్నీ. బాఘా అయిదు నిమిషాలు పోతేనేగాని దూరాన్నుంచి కూతచప్పుడు వినరాలేదు మనవాళ్లకి. మరో పావుగంటకి డ్రైవరూ కండక్టరూ రొజుకుంటూ వచ్చేరు. చుట్టుముట్టిన కోదువాళ్లని చూసి వాళ్ళకీ గుండెలు అవిసిపోయేయి. ఎట్టకేలకి ధైర్యం తెచ్చుకుని, "కొంపముంచేరు బాబూ పెదపల్లెకి వెళతాం అంటే అందమ్మటల్లా తిరిగి తిరిగి మా ప్రాణాలుతోడుకుపోయేయి" అని ఏదో చెప్పబోయేడు డ్రైవరు. కాని, అతన్ని చెప్పనిస్తేనా? కోదునాయకుడు మళ్లీ అంకెవేసేడు. అక్కణ్ణుంచి డ్రైవరూ, కండక్టరూ కోదువాడూ ఒకటే గోల!— ఒకర్ని ఒకరు తోసుకొంటూ ఊగించేసుకుంటున్నూ.

ఆ డ్రైవర్ని చూసేసరికి వెంకయ్యగారికి కొంచెం ధైర్యం పొడచూపింది. "ఏవిటోయ్ ఆ గోల. నీ చేతిలోవున్న హేండిలుతో ఆ గాడిదవెధవ బుర్ర చితగ్గొట్టలేవూ?" అన్నాడాయన, అంతవరకూ లోలోపలే అణిగివున్న ధైర్యసాహసాలు ఒక్కసారి ప్రకటిస్తూను.

"బాబ్బాబు అటువంటి పనేపీ చెయ్యకండి, మీ పుణ్యం వుంటేను! ఏదైనా కాస్తంత అటూ యిటూ అయిందంటే యీ యీటెలన్నీ మీ వీపులమీదనే ఉంటాయి" అన్నాడు డ్రైవరు. అసలు తమ వీపులు ఉండవలసిన చోట ఉన్నాయా అని కాబోలు విద్యార్థులంతా రెండోకంటివాడికి తెలియకుండా ఎవరి వీపులు వారు తడుముకున్నారు. డ్రైవరూ కండక్టరూ కోదువాడూ మళ్లీ తెలియరాని భాషలో గోలపెట్టడం ఆరంభించేరు.

"ఏవిటయ్యా వాడి అవస్థ! ఎప్పటికీ తెవల్చవేం?" వెంకయ్యగారు మళ్లీ లీడరయిపోయేడు.

"ఊరుకో పంతులూ. నీతోనే వచ్చింది మాకీ అవస" కండక్టరు విసుక్కున్నాడు.

"ఈ దిక్కుమాలిన్ని రోజుల్లో పిన్నా పెద్దా అన్న మాట లేకుండా ఏకవచనప్రయోగం, యిదో పోయేకాలం," వెంకయ్యగారి ధైర్యసాహసాలకి పౌరుషం కూడా తోడయింది.

"అలాగే. మేం రావడం మరోగంట ఆలస్యం అయితే మీకందరికీ పోయేకాలమే దాపరించి వుణ్ణు," డ్రైవరు తీక్షణంగా జవాబిచ్చేడు. "ఊఁ తలకో రూపాయి చొప్పున యిస్తేనే గాని కదలనియ్యం అంటున్నారు, తియ్యండి మనీపర్సులు!"

ఇక గత్యంతరం లేకపోయింది. ఆడవాళ్లు పైటకొంగుముళ్లు విప్పేరు. కొందరు స్టూడెంట్సు మనీపర్సులు తెరిచేరు. మరి కొందరు కోటులోపలి జేబుల్లోకి చేతులు పోనిచ్చేరు. వెంకయ్యగారు బొడ్డు కొంగున ముడి విప్పేడు. ఎలాగయితేనేం సొమ్ము పోగడింది. ఇహ నా రూపాయిలు వాడి చేతులో పొయ్యడం, మనవాళ్లు దారితియ్యడవే తరవాయి. కాని భరవసా యేవిటి? తీరా సొమ్ము చేజిక్కించుకుని వాడు మళ్ళీ అంత సొమ్మూ కక్కమంటే?......
పాపం, డ్రైవరే ఓ యేర్పాటు చేసేడు— కండక్టరుతోడుగా వీళ్లంతా చింతతోపు దాటి బస్సు చేరుకోడానికీ; అక్కడికి చేరుకున్నాక, కారుహారన్ మోగించగానే డ్రైవరు కోదువాడి మొహాన ఆసొమ్ముపారేసి రావడానికిన్నీ.

ఆ క్షణంలోనే వెంకయ్యగారి బుర్ర కూడా అతి తీక్షణంగా పనిచేసింది. ఏవో! సొమ్ము కాస్తా చేత పడ్డాక, మళ్ళీ అంతా యిస్తేనేగాని డ్రైవర్ని వొదలం అంటే? ఎందుకయినా మనిషికి మనిషి ఉంటేనే మంచిదీ. తను ఒక్కడూ వెనక్కి ఉండిపోయేడు!!

పదినిమిషాలయినా కారుహారన్ మోగలేదు. ఏవాఁ అనుకొంటూంటే కండక్టరు తిరిగి ప్రత్యక్షం. తీరా బస్సుదగ్గిరకి వెళ్లి జనాభా లెఖ్ఖ చూసుకునేసరికి పరమానందయ్యశిష్యుడు పంతులు ఒక్కడు మిస్సింగు!

"ఏం పంతులూ, మమ్మల్ని యిలా కాల్చుకుతిండానికి పెట్టుకున్నావ్, యివాళా?" అంటూ వొచ్చేడు కండక్టరు.

"కాల్చుకు తిండఁవేవిటేని పిండాకూడు! మనిషికి మనిషి ఆసరాగా నిలుస్తేను!" అని వెంకయ్యగారు తను వెనకనెందుకు ఉండిపోయేడో విప్పిచెప్పేడు.

కండక్టరుకి నవ్వు కోపవూ ఒక్కసారిగా వొచ్చేయి—

"పంతులూ, చదివిచదివి నీబుర్ర చెడిపోయింది. వీళ్లు అసలే కోతివెధవలు. ఏవిఁటి చేస్తారో తెలుసునా? ఆమట్టుగా

(36-వ పేజీ చూడుడు)

# మనదేశం

(4-వ పేజీ తరువాయి)

క్రమం ఇంకా ప్రారంభం కాలేదు.

## ధాన్య సేకరణ*

చెన్నరాష్ట్ర ఆహారశాఖా మంత్రి రోష్ విక్టోరియాగారు ధాన్యం సేకరించడానికై స్వయంగా ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సంచారంచేశారు. ఇప్పటికి మొత్తం 70 వేల బస్తాల ధాన్యానికి వాగ్దానాలు పోగుచేశారు. వారే ఊరెళ్లినా ధాన్యవంతులైనవారు ధాన్యం ఇవ్వడానికి వాగ్దానాలివ్వడం, మిగతా అందరూ బియ్యానికి ఇబ్బందిగా ఉంది కాబట్టి ముందు అక్కడ అవసరాలు తీర్చినతరవాతనే సేకరించబడిన ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించాలని విన్నపంచేసుకోవడం జరిగింది. సర్కారు జిల్లాల్లో ప్రజలు బియ్యం కొరవవల్ల బాధపడుతున్నారంటే మంత్రులు నమ్మడంలేదు. పత్రికల వార్తలన్నీ అబద్ధాలనుకుంటారు.

నిజానికి సర్కార్ జిల్లాల్లో కొరవ లేకపోవచ్చును. కాని వ్యాపారులు, మిల్లర్లు తల్చుకుంటే కరువు తెచ్చిపెట్టడానికి పరిస్థితి అనుకూలంగా ఉందని మాత్రం చెప్పాలి. ఉభయ గోదావరి జిల్లాల్లో మంత్రిగారికి వాగ్దాన మివ్వబడిన ధాన్యం దాళవా పంటలో వచ్చినదని గత కొన్ని వారాల సేకరణ ప్రమాణాన్ని బట్టి చూస్తేనే తెలుస్తుంది. ఈ దాళవా పంటని ఇప్పుడే కడిగేసి తీసుకుపోతే, దేశంలో ముందు ముందు క్లిష్ట పరిస్థితి ఏర్పడవచ్చును. పెద్దపంటలో ధాన్యంపైన ఎక్కువ ధరలు, ఎక్కువ లాభాలు గుంజుకోవాలనుకునే వ్యాపారులు, మిల్లర్లు ఇప్పుడీ రీతిగా మంత్రిగారికి ముఖప్రీతి నిమిత్తం వాగ్దానాలు, ధాన్యమూ కూడా ఇచ్చినట్లయితే, ఇహమూ, పరమూ కూడా లభిస్తాయి. ఇప్పుడు మంచి మాటా, ముందు ఎక్కువ లాభాలు.

సర్కారు జిల్లాల్లో కనీసావసరమైన ధాన్యం మటుకుంచి, మిగతా ధాన్యాన్ని కరువు జిల్లాలకి పంపాలనుకుంటే తప్పులేదు కాని, తీరా పంపిన తరవాత ఈ కనీసావసర ధాన్యాన్ని కేవలం వ్యాపారులకీ, మిల్లర్లకీ విడిచిపెట్టి, సర్కార్ జిల్లాల ప్రజలకి అమ్మాలంటేనే చిక్కొస్తుంది. సరిగ్గా వాడకానికి సరిపోయే ధాన్యాన్ని మాత్రమే అట్టేపెట్టినట్లయితే, దీనిపైనే ఎక్కువ లాభాలు గుంజడానికి వ్యాపారులు, మిల్లర్లు ప్రయత్నించక మానరు. వారలా చేస్తే, అది మరి వ్యాపారధర్మమే- నష్టాలు వస్తే ప్రభుత్వాలు ఆదుకోవు కాబట్టి, వొచ్చినప్పుడే చిక్కినంత లాభం గుంజేసుకోవడం వ్యాపారధర్మంగానే పరిగణించబడుతోంది. "మీరు ప్రజలకోసం త్యాగం చెయ్యాలి" అని వ్యాపారులకి చెప్పి ఏం లాభం? వ్యాపారులే నష్టాలొస్తే ప్రజలు త్యాగంచేస్తారా?

అసలీ కారణంవల్లనే సర్కార్ జిల్లాల్లో ఈనాడు అక్కడక్కడ కరువులొస్తున్నాయి. గతసంవత్సరం ఇల్లాగే ఊడ్చేశారు ధాన్యాన్ని. ఈ సంవత్సరం తుపాన్లు కొట్టెయ్యగా, సేకరించేవారు సేకరించగా, మిగిలిన ధాన్యం స్థానికంగా ప్రజలకి సరిపోయేదే. సరిగ్గా సరిపోతుంది కాబట్టే ఈ స్థితి వచ్చింది. కాబట్టి సర్కార్ జిల్లాల్లో కరువుందంటే ప్రభుత్వం నమ్మకూడనిదేమీ లేదు—వ్యాపారుల నీతిపట్ల మరీ దృఢవిశ్వాసం ఉంటే తప్ప.

ఈ పరిస్థితిలో స్థానికావసరాల్ని గమనించకుండా ధాన్యాన్ని తరలించినట్లయితే వచ్చే పంటలో ధాన్యం తప్పకుండా మరుగున పడిపోయేమాట తథ్యం. పేదల ఇళ్లు చొరబడి, స్వంతానికి నిలవచేసుకున్న బస్తా, అరా చొప్పున బియ్యాన్ని, ధాన్యాన్నీ ఉద్యోగులు సేకరిస్తున్నారే కాని, మిల్లుల్లోనూ, మంత్రుల ఆశ్రయం కల పెద్దల గిడ్డంగుల్లోనూ మూలుగుతున్న ధాన్యపు రాసులవంక చూడనైనా చూట్టంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కళంకాన్ని మాపుకుంటేగాని ప్రభుత్వంపట్ల ప్రజలకు, పైకిముఖప్రీతి కనపర్చినా చాటుగా దుర్వ్యాపారానికి దిగే వ్యాపారులకుకూడా విశ్వాసం కలగడం, ధాన్యం పోగవడం అసంభవం.

ఉత్పత్తిదారుల్ని, మిల్లర్లని కూడగట్టుకుంటే చాలని భావించి ప్రభుత్వం ప్రజల్ని ఈ వ్యాపారుల పాలిట విడిచిపెట్టినట్లయితే ఆహారసమస్య అదనపు జిల్లాల్లో కూడా విషమిస్తుందే కాని బాగుపడదు.

దేశమంతటా, అంటే కొరవ రాష్ట్రాల్లోనూ, మిగులు రాష్ట్రాల్లోనూ కూడా ధాన్యసేకరణ మరింత దీక్షతో నిర్వహించడానికి, ఢిల్లీలో ముఖ్య మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఏడు సూత్రాల ప్రణాళికను నిర్ణయించింది.

కాని ఆహారసమస్యా పరిష్కారం ధాన్యసేకరణపద్ధతిపైనే కేవలం ఆధారపడి ఉందా, లేక ధాన్యవ్యాపారాన్ని నిర్ణీత పంథాలో నడిపించడంలో ఉందా?—అనే విషయాన్ని ఇంకా ప్రభుత్వాలాలోచించలేదు.

[సీతారామ్]

---

(35-వ పేజీ తరువాయి)

డ్రైవర్ని బందీచేసి, వాణ్ణి విడిపించడానికి మళ్లీ అంత సొమ్మూ నిన్ను తీసుకురమ్మంటారు. నువ్వు బస్సుదగ్గిరికి వచ్చి ఎలాగో సొమ్ము జతపరిచి పట్టికెళతా వనుకో. అప్పుడు వాళ్లు నిన్ను పట్టుకుని డ్రైవర్ని పీకేస్తారు. మరంత సొమ్ము పట్టుకొస్తేనే గాని నిన్ను వొదలం అంటారు. అలాగ నిన్ను కావని అతన్ని, అతన్ని కాదని నిన్నూ పట్టుకుని సొమ్ముకోసం పీడించుకు తింటూంటే—మా కింక పనేవీ లేదనుకున్నావా యేవిటి? నడువ్, యీపాటి? మహా పెద్ద చదివేవ్ !!" అంటూ ఒక్క గసురు గసిరి, వెంకయ్యగార్ని నెట్టుకుంటూ పోయేడు కండక్టరు.

×

బస్సు మళ్ళీ కదిలి యింటిముఖం పట్టిందో లేదో, వెంకయ్యగారి బుర్రలో మళ్లీ మెరుపుతీగె!

"ఆ కోడువెధవల హంగామాకి హడలిపోయి నుప్పాలా కూలబడిపోయేను. గాని, అలా వాళ్లని చూస్తూనే నోట్సు ఓ రెండు ముక్కలు రాసుకున్నా తీరిపోను!" అంటూ విసుక్కున్నాడాయన.

"వరి మీరు అట్టే శ్రమపడిపోనక్కర్లేదు తాతగారూ; వొచ్చేవారం పత్రిక చూడండి. మన జేసికొక్కసుముచ్చటంతా అందులో వుంటుంది; తు-చ తప్పకుండా రాసికంపుతాను" అంది కిరస్తానీపిల్ల.

సత్రాణం - బస్సు గొల్లున నవ్వింది!